# 24 వ అధ్యాయము

# నిలదీయుట, క్షమించుట, సమాధానపడుట

యేసు చేసిన కొండ మీద ప్రసంగాలను, మనం చదివినప్పుడు మనకు వ్యతిరేకంగా పాపం చేసిన వారిని ఏవిధంగా క్షమించాలన్న విషయాలను మనము నేర్చుకుంటాము. మత్తయి 6:14-15 ప్రకారం మనము వారిని క్షమించకపోయినట్లయితే, యేసు ప్రభువు తానుకూడా మనలను క్షమించడని స్పష్టంగా తెలియజేశాడు.

ఒకరిని క్షమించుట అనగానేమి? లేఖనాలను మనం పరిగణలోనికి తీసుకొని దీని గురించి ఆలోచిదాము.

ఒకరి అప్పును పూర్తిగా తీసివేయడాన్ని యేసు క్షమాపణతో పోల్చాడు (మత్తయి 18:23-35) ధనాన్ని మీకు అప్పుగా ఉన్న వ్యక్తిని మీరు ఆడబ్బు తిరిగి చెల్లించకుండా ఆబాద్యత నుండి మీరు అతనిని విడుదల చేస్తే ఎలా ఉంటుందో ఒక సారి ఆలోచించండి. అతని అప్పుకు సంబంధించిన పత్రాలన్నీ నీవు చింపివేసి, అతని మీద ఏమాత్రం కోపంలేకుండా, ఎన్నటికీ అతడు ఆ అప్పును తిరిగి చెల్లించనవసరం లేదని అతనికి చెప్పినట్లయితే అతడు నీకు అప్పు ఉన్నప్పుడు అతనిని చూచినట్లు కాక వేరే విధంగా నీవు అతనిని చూడడం ప్రారంభిస్తావు. దేవుడి చేత క్షమించబడుట అంటే ఏమిటో మనం తెలుసుకుంటే క్షమాపణను గూర్చి మనం ఇంకా ఎక్కువగా అర్థం చేసుకోగలుగుతాము. ఆయన మనలను క్షమించినప్పుడు ఆయనకు మనం చేసిన ఇష్టము లేని పనుల యొక్క లెక్కను ఆయన ఉంచడు, దానికి మనలను ఆయన బాధ్యులను చేయడు. ఆ పాపాన్ని బట్టి ఇంకెప్పటికి మన పై  కోపించడు, మనము ఆయనతో సమాధానపరచబడుతాము.

అధేవిధముగా నేను నిజంగా ఒక వ్యక్తిని క్షమించినప్పుడు ఆవ్యక్తి మీద పగ తీర్చుకోవాలని గాని న్యాయం కావాలి అనిగాని ఏవీ కోరకుండా కృప చూపించి ఆవ్యక్తిని నా హృదయం నుంచి విడుదల చేస్తాను. నాకు వ్యతిరేకంగా అపరాధము చేసిన వ్యక్తి మీద నేను మాత్రము కోపంగా ఉండను. మేమిద్దరం సమాదాన పరచబడినట్లు లెక్క. ***ఒక వేళ నేను ఎవరిమీదనైనా కోపాన్ని మరియు ద్వేషాన్ని ఉంచుకున్నట్లయితే ఆ వ్యక్తిని నేను క్షమించినట్లు కాదు.***

ఈ విషయాన్ని బట్టి క్రైస్తవులు అనేక సార్లు తమను తామే మోసపుచ్చుకొనుచున్నారు. వాళ్ళు ఇతరులను క్షమించాలని తెలిసి క్షమించామని చెప్పుచూ వారి అంతరంగాలలో ఆ అపరాధి మీద కోపాన్ని మరియు ద్వేషాన్ని కలిగిఉంటారు. ఈ అపరాధము చేసిన వారిని చూడకుండా తప్పించుకొని తిరుగుతారు, ఎందుకంటే  వారిలో అణగదొక్కబడిన కోపం తన పట్ల తప్పుచేసిన వారిని చూడగానే తిరిగి పైకి వస్తుంది కాబట్టి. నేను కూడా కొన్ని సార్లు ఇలాగే చేశాను కనుక, నేను ఏమి మాట్లాడుతున్నానో బాగా తెలిసే మాట్లాడుతున్నాను. మనలను

మనం మోసం చేసుకోవద్దు. మన తోటి విశ్వాసితో మనం కోపంగా ఉండకూడదని యేసు కోరుకొనుచున్నాడు (మత్తయి 5:22).

ఇప్పుడు నన్ను ఒక ప్రశ్న అడగనివ్వండి: తన తప్పును క్షమించమని అడిగిన దోషి మరియు తన తప్పును క్షమించమని అడగని దోషి వీరిద్దరిలో ఎవరిని క్షమించడం తేలిక? మనందరం ఒప్పుకొనే విషయం తన తప్పును ఒప్పుకొని క్షమించమని అడిగిన వ్యక్తిని క్షమించడమే అతి సులువు క్షమించమని అడగని వ్యక్తి కంటే అడిగిన వ్యక్తిని క్షమించడమే అత్యంత సులువు అని చెబుతాము. సహజంగా క్షమించమని కోరని వ్యక్తిని క్షమించడం అసాధ్యంగా అనిపిస్తుంది.

దీనిని మరో కోణంలో పరిశీలిద్దాము. క్షమించమని అడిగిన దోషిని మరియు అలా అడగని దోషిని ఇద్దరిని క్షమించకపోయిన అది తప్పే, అయితే ఇందులో ఏది పెద్ద తప్పు? ఈ రెండు తప్పయితే, క్షమించమని అడిగిన వ్యక్తిని క్షమించకపోవడం అతిపెద్ద నేరం అవుతుందని అందరం ఒప్పుకుంటాం.

## లేఖనాల నుండి ఆశ్చర్యం గొలిపే విషయం.

ఇవన్నీ నన్ను మరో ప్రశ్నకు నడిపిస్తున్నాయి. మనకు వ్యతిరేకంగా పాపం చేయు వారందరినీ క్షమించాలని ప్రభువు కోరుచున్నాడా? తమను తాము తగ్గించుకొనకుండా, పాపము ఒప్పుకోకుండా, క్షమాపణ అడగని వారిని కూడా క్షమించాలా?

లేఖనాలను మనం జాగ్రత్తగా పరిశీలన చేసినప్పుడు జవాబు "కాదని" మనము కనుగొంటాము.

అనేక క్రైస్తవులకు ఆశ్చర్యకరము కలిగించే విషయము ఏమంటే అందరనినీ మనం ప్రేమించాలని మనం ఆజ్ఞాపించబడినప్పటికీ, అందరినీ క్షమించాలన్న నిబంధన ఏమియూ లేదని లేఖనాలు స్పష్టంగా ప్రకటిస్తున్నాయి.

ఉదాహరణకు మనకు వ్యతిరేకంగా పాపము చేయు తోటి విశ్వాసిని అలా క్షమించాలని యేసు కోరుతున్నాడా? లేదు అలా ఆయన ఆశించడం లేదు లేకుంటే మత్తయి 18:15-17లో సమాధానార్థమై నాలుగు పద్ధతులను అనుసరించమని ఆయన చెప్పేవాడు కానే కాదు.

> ఈ విధంగా తప్పిదాలు చేయువాడు మార్పు చెందకపోతే అతడు వెలివేయబడతాడు మరియు నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసినయెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగానున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి. అతడు విననియెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరినిద్దరిని వెంటబెట్టుకొని అతని యొద్దకు పొమ్ము. అతడు వారి మాటయు విననియెడల ఆ సంగతి సంఘమునకు తెలియజెప్పుము; అతడు సంఘపు మాటయు

విననియెడల అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము (మత్తయి 18:15-17).

4వ స్థాయికి వచ్చేటప్పటికి (వెలివేయబడే స్థాయి) తప్పిదం చేసిన వాడికి క్షమాపణ సిద్ధిలేదు. ఎందుకంటే క్షమాపణ మరియు వెలివేయడం ఒక దానితో ఒకటి పొసగవు కాబట్టి. "అతనిని క్షమించాము మరియు వెలివేస్తున్నాము" అని ఎవరైనా చెబితే అది చాలా విచిత్రంగా ఉంటుంది. ఎందుకంటే క్షమాపణ పొందినవాడు సమాధాన పరచబడతాడు. కాని వెలివేయబడడు. (ఒక వేళ దేవుడు "నిన్ను క్షమిస్తాను, కాని ఇప్పటి నుండి నీతో నాకు ఏమీ సంబంధం లేదు"అని చెబితే నీవు ఏమనుకుంటావు?) యేసు ఆ వెలివేయబడిన వానిని అన్యుని వలె మరియు సుంకపు గుత్తదారుని వలె చాటమని చెప్పాడు. ఈ రెండు రకాల ప్రజలతో యూదులు తమ సంబంధ బాంధవ్యాలను తెగతెంపులు చేసుకున్నారు.

యేసు ప్రభువు ఇచ్చిన ఈ నాలుగు మెట్లు మొదటి, రెండవ లేదా మూడవ స్థాయిలలో దోషి మార్పు చెందితేనే తప్ప అతనికి క్షమాపణ అనుగ్రహింపబడలేదు. ఏ ఒక్కదాని తర్వాత మార్పు చెందకపోయినా తరువాత స్థాయికి అతడు తీసుకొనబడతాడు. మారు మనస్సు పొందనొల్లని యెడల దోషిగానే చూడబడతాడు. తప్పు చేసిన వాడు "మామాట విననప్పుడు" (మార్పుపొందినపుడు మాత్రమే) ఆ సోదరుని నీవు గెలిచినట్లు ( అనగా సమాధాన పరచబడుట).

***ఎదుర్కోవటానికి ఉద్దేశ్యం క్షమాపణ అనుగ్రహించుటకు.*** దోషి యొక్క మార్పును బట్టి అతని క్షమాపణ తెలియజెప్పగలము.

(1) మార్పు చెందుతాడన్న (2) నిరీక్షణతో దోషిని ఎదుర్కొని (3) అప్పుడు అతనిని క్షమించాలి.

స్థిరపరచబడిన తర్వాత మార్పులేని సోదరుని క్షమించాలని కోరుటలేదని తెలియజేయడానికి ఇవన్నీ తెలియజేయబడ్డాయి. కాని దీనిని బట్టి ఆ తప్పు చేసిన వ్యక్తిని అసహ్యించుకునే హక్కు మనకు లేదు. అతనిని ప్రేమిస్తూ, క్షమించి, సమాధాన పరచబడాలని అతనిని మనం ఎదుర్కోవడం జరుగుతోంది.

యేసు సూచించిన ఆ మూడు పద్ధతుల ద్వారా సమాధానపడుటకు ప్రతి ప్రయత్నం చేసిన మీదట యేసు చెప్పిన నాల్గవ విధానం ప్రకారం ఆ సంబంధాన్ని అంతటితో చాలించాలి.[63] వ్యభిచారులతొ, తాగుబోతులతొ, స్వలింగసంపర్కులతొ మనం ఎటువంటి సహవాసం లేకుండినట్లుగా (1 కొరింథీ 5:11) క్రీస్తు సంఘ తీర్మానము చొప్పున మారు మనస్సు పొందనొల్లని నామకార్థ క్రైస్తవులతో మనకు ఎటువంటి సహవాసం ఉండదు. వాళ్ళు నిజమైన క్రీస్తు అనుచరులు కాక ఆయన సంఘానికి అవమానం తెచ్చువారిగా ఉన్నారు.

## దేవుని యొక్క ఉదాహరణ

మనం ఇతరులను క్షమించవలసిన విషయం గురించి మనం ఇంకా

[63] వెలివేయబడిన వాడు తరువాత పశ్చాత్తాపం పొందితే, యేసు అతనికి క్షమాపణ అనుగ్రహించమని కోరటం సముచితంగా ఉంది.

ఆలోచించినట్లయితే దేవుడు తనంతట తాను చేయని పనిని మనం ఎందుకు చేయాలని కోరుతున్నాడో అని ఆశ్చర్యం చెందుతాము. తప్పకుండా దేవుడు దోషులను ప్రేమిస్తూ వారిని క్షమించుటకు తన కృపగల హస్తాన్ని చాపుతాడు. వారు మార్పు చెందుటకు సమయాన్ని ఇచ్చి తన ఉగ్రతను ఆపుకుంటున్నాడు. కాని వారి క్షమాపణ వారి మారు మనస్సు మీద ఆధారపడి ఉంటుంది. ***దేవుడు అపరాధి మార్పు చెందనిదే వానిని క్షమించడు*** కాబట్టి మన నుండి ఆయన ఎక్కువ ఆశిస్తున్నాడని మనం ఎందుకు అనుకోవాలి?

క్షమించలేని తనం దేవుని దృష్టిలో అతిభయంకరమైన పాపం, మనలను క్షమాపణ కోరిన వారిని క్షమించక పోవడం మరింత పాపమైయున్నది. యేసు ఈ నాలుగు పద్ధతులను చేసిన తరువాత పేతురు అడిగిన విషయం మనలో ఆశక్తిని రేకెత్తిస్తుంది:

> ఆ సమయమున పేతురు ఆయన యొద్దకు వచ్చి-ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసినయెడల నేనెన్ని మారులు అతని క్షమింపవలెను? ఏడు మారులమట్టుకా? అని అడిగెను, అందుకు యేసు అతనితో ఇట్లనెను-ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారుల మట్టుకని నీతో చెప్పుచున్నాను (మత్తయి 18:21).

***మార్పు చెందని*** సోదరుని వందల పాపాలను వందలసార్లు క్షమించాలని ఆయన కోరుతున్నాడని పేతురు అనుకున్నాడా? ఇంతకు ముందే మార్పు చెందని సోదరుని పాపాన్ని బట్టి అన్యునిలా మరియు సుంకపు గుత్తదారునిలా చూడమని యేసు బోధించాడు కదా. అలా కాదని పిస్తుంది. నీవు ఒక వ్యక్తిని క్షమిస్తే అతనితో తెగతెంపులు చేసుకొన్నట్లు చూడవు.

మన ఆలోచనలు సమర్థించే మరొక ప్రశ్న : యేసు మనలను ఎన్నటికీ మార్పుచెందని తోటి సహోదరుని యొక్క వందల పాపాలను వందల సార్లు క్షమిస్తూ సహనాన్ని కొనసాగించాలని ఆశిస్తున్నాడా? అలాంటప్పుడు ఒక్క వ్యభిచార పాపాన్ని, బట్టి మన భార్య మార్పు చెందకపోతే వివాహ సంబంధాన్ని వదిలివేయాడాన్ని ఎందుకు ఆయన అనుమతించడు (మత్తయి 5:32)?[64] అది పొంతనలేనిదనిపిస్తుంది.

## వివరణ

నాలుగు వందల తొంబై సార్లు క్షమించమని పేతురుతో యేసు నేరుగ చెప్పినప్పుడు ఆయన చెప్పిన విషయం పేతురుకు అర్థమవునట్లు యేసు ప్రభువు ఒక ఉపమానాన్ని తెలియజేశాడు.

> కావున పరలోకరాజ్యము, తన దాసులయొద్ద లెక్క చూచుకొన గోరిన యొక రాజును పోలియున్నది. అతడు లెక్క చూచుకొన మొదలు పెట్టినప్పుడు, అతనికి పదివేల తలాంతులు అచ్చియున్న యొకడు

---

[64] వ్యభిచారంలో పట్టుబడిన జీవితభాగస్వామి క్రైస్తవుడైతే (క్రైస్తవురాలైతే), విడాకులు తీసుకొనక మునుపు యేసు సూచించిన మూడు పద్ధతుల ద్వారా అతనిపట్ల వ్యవహరించాలి. అప్పుడు ఆ వ్యక్తి పశ్చాత్తాపడితే యేసు చెప్పిన ప్రకారం అతనిని క్షమించాలి.

అతని యొద్దకు తేబడెను. అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి, అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను. కాబట్టి ఆ దాసుడు అతని యెదుట సాగిలపడి మ్రొక్కి నాయెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా ఆ దాసుని యజమానుడు కనికరపడి, వానిని విడిచిపెట్టి, వాని అప్పు క్షమించెను. అయితే ఆ దాసుడు బయటకు వెళ్లి తనకు మారు దేనారములు అచ్చియున్న తన తోడిదాసులలో ఒకనినిచూచి, వాని గొంతుపట్టుకొని నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను. అందుకు వాని తోడిదాసుడు సాగిలపడి-నా యెడల ఓర్చుకొనుము, నీకు చెల్లించెదనని వానిని వేడుకొనెను గాని వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను. కాగా వాని తోడి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దు:ఖపడి, వచ్చి జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా తెలిపిరి. అప్పుడువాని యజమానుడు వానిని పిలిపించి - చెడ్డ దాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని, నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడిదాసుని కరుణింపవలసియుండెను గదా అని వానితో చెప్పెను. అందుచేత వాని యజమానడు కోపపడి, తనకు అచ్చి యున్నదంతయూ చెల్లించు వరకు బాధపరచువారికి వాని ప్పగించెను. మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయ పూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను (మత్తయి 18:23-35)

గమనించండి మొదట బానిస యజమానుని (రాజును) క్షమించమని అడిగాడు కాబట్టి క్షమించబడ్డాడు. తిరిగి గమనించండి రెండవ బానిస కూడా క్షమించమని మొదటి బానిసను వినయపూర్వకంగా అడిగాడు. మొదటి బానిస తాను పొందిన దానిని రెండవ వానికి అనుగ్రహించలేదు. ఇది అతని యజమానికి తీవ్ర కోపాన్ని కలుగజేసింది. యేసు ఉపమానముల ద్వారా ఎన్నడూ చెప్పని విషయం ఏదనగా ఒక మార్పు చెందని సహోదరుడు ఎన్నడూ క్షమాపణలు కోరనప్పటికీ అతనిని క్షమించమని యేసు తనను కోరుతున్నట్లుగా పేతురు తలంచాడా? అలా జరిగియుండదు. అతనిపట్ల సరైన రీతిలో వ్యవహరించిన తరువాత అతనిని అన్యునిలా మరియు సుంకపు గుత్తదారునిగా చూడాలని యేసు చెప్పిన పిదప పేతురు అలా ఆలోచించడానికి అస్కారమేలేదు.

తన సోదరుని క్షమించని వారు శిక్షను ఎదుర్కొనవలసి ఉంటుంది అని యేసు చెప్పినాడు గనుక ఒక మార్పు చెందని సహోదరుని తాను క్షమించవలసి ఉంటుందని అది

యేసు తననుంచి ఆశిస్తున్నాడని పేతురు ఎట్టిపరిస్థితిలోనూ అనుకొని ఉండడు. యేసు ఉపమానంలో మన ఋణాలన్నీ మరలా లెక్కించి మనం వాటిని చెల్లించు వరకు మనలను శిక్షకులకు అప్పగిస్తానని చెప్పాడు. ***దేవుడే క్షమించని ఆసోదరుని*** క్రైస్తవులు క్షమించకపోతే వారికి ఆశిక్ష న్యాయమైనదవుతుందా? ఒక సోదరుడు నాకు వ్యతిరేకంగా అపరాధం చేస్తే ఆవ్యక్తి దేవునికి వ్యతిరేకంగా పాపం చేసినట్లే మరియు అతడు మార్పుచెందనిదే దేవుడు అతనిని క్షమించలేడు. దేవుడే క్షమించని వ్యక్తిని నేను క్షమించనందుకు దేవుడు నన్ను న్యాయపరంగా శిక్షించగలడా?

## సంక్షిప్త వివరణ

లూకా 17:3-4లో మన తోటి విశ్వాసులను క్షమించుటను గూర్చి యేసు మన నుంచి కోరుతున్న విషయాలు వ్రాయబడియున్నాయి.

> మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి. నీసహోదరుడు తప్పిదము చేసినయెడల అతని గద్దించుము; అతడు మారుమనస్సు పొందిన యెడల అతని క్షమించుము. అతడు ఒక దినమున ఏడుమారులు నీయెడల తప్పిదము చేసి యేడు మారులు నీ వైపుతిరిగి-మారుమనస్సు నొందితిననినయెడల అతని క్షమింపవలెనననెను (లూకా 17:3-4).

ఇంతకన్నా స్పష్టంగా ఇంకేమైనా ఉంటుందా ? మనతోటి విశ్వాసులు మారుమనస్సు పొందినప్పుడు వానిని క్షమించాలని యేసు ప్రభువు కోరుచున్నాడు. "మేము మా ఋణస్థులను క్షమించినట్లు నీవు మా ఋణములను క్షమించమని" మనం ప్రార్థించినప్పుడు మనం ఇతరులకు చేసినది మనకు చేయమని దేవుణ్ని ***అడుగుచున్నాము***. మనం అడగకుండా ఆయన మనల్ని క్షమిస్తాడని ఎన్నడూ భావించరాదు. కాబట్టి క్షమించమని ***అడగని*** వారిని మనం క్షమించాలని ఆ విధంగా దేవుడు మనలను కోరుకుంటున్నాడని ఎలా అనుకోగలము?

మరలా దీనిని బట్టి మనకు వ్యతిరేకంగా పాపం చేసిన సోదరి సోదరునిపై మనం ద్వేషాన్ని పెంచుకోవడానికి ఏమాత్రం హక్కు లేదు. మనం ఒకరిని ఒకరిని క్షమించాలని ఆజ్ఞాపించబడ్డాము. కాబట్టి మనకు వ్యతిరేకంగా పాపంచేసిన వాడు దేవునికి వ్యతిరేకంగా కూడా పాపంచేశాడు కాబట్టి సమాధాన పడుటకు అతనిని ఎదుర్కొనాలని మనం ఆజ్ఞాపించబడియున్నాము. ***ప్రేమ చేయు కార్యము ఇదే***. అయినప్పటికి అనేకసార్లు క్రైస్తవులు అపరాధం చేసిన తమతోటి విశ్వాసులను క్షమించామని చెబుతుంటారు, కాని వారికి ఎదురుపడక తప్పించుకొనుటకు ఇది ఒకసాకు మాత్రమే. వారు చేయు పనులను బట్టి వారు నిజంగా క్షమించలేదని అర్థమవుతుంది. ఆ తప్పుచేసిన వ్యక్తిని ఎట్టిపరిస్థితులోనైన కలవకుండా ఉంటారు. మరియు వాళ్ళకు ఉన్న బాధ గురించి తరచూ చెప్పుకుంటూవుంటారు. వాళ్ళ మధ్య సమాధానం ఉండదు.

మనము పాపం చేసినప్పుడు దేవుడు మనలను, మన ఆంతర్యంలో ఉన్న

పరిశుద్ధాత్మ ద్వారా నిలదీసి అడుగుతాడు, ఎందుకంటే ఆయన మన యెడల ప్రేమ కలిగి ఉండి మనలను మన్నించాలనే కోరికతోనున్నాడు. ఆయనను అనుసరించుట నేర్చుకోవాలి అలాగే మన తోటి వారు మన యెడల పాపం చేసినప్పుడు వారిని నిలదీసి క్షమించి సమాధానం పడాలి.

ఒకరి యందొకరు స్వచ్ఛమైన ప్రేమ కలిగి ఉండుటను దేవుడు ఆశిస్తాడు. ప్రేమతో గద్దించవచ్చు కాని కక్ష నిలుపు కొనియుండరాదు. మోషే ధర్మశాస్త్రంలో ఈ ఆజ్ఞను చూస్తాము:

> నీ హృదయములో నీ సహోదరుని మీద పగపట్టకూడదు, ***నీ పొరుగువాని పాపము నీ మీదికి,*** రాకుండునట్లు నీవు తప్పక వానిని గద్దింపవలెను. కీడుకు ప్రతికీడు చేయకూడదు, నీ ప్రజలమీద ***కోపముంచుకొనక నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను***, నేను యెహోవాను (లేవి 19:17-18)

## ఒక అభ్యంతరము

(మార్కు 1:25-26) లో యేసు మాటలను గమనిద్దాము. ఎవరినైనా గాని వారు క్షమించమని అడిగినా అడగకపోయినా వారిని మనం క్షమించాలి అని ఇది సూచించటంలేదా?

> మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును. మార్కు 11:25-26).

ఈ వచనము ఈ అంశం గురించి మనము ఇదివరకు పరిశీలించిన మిగతా అన్ని వచనములను కొట్టివేయుటలేదు. మనలను వేడుకున్నప్పుడు క్షమించకపోతే అది దేవుణ్ని ఎంత దు:ఖము కలిగిస్తుంది అన్నది మనం ఇదివరకే తెలుసుకున్నాము. మనము దేవుడు క్షమాపణ పొందాలంటే ఇతరులను మనము క్షమించాలి అని యేసు ఇక్కడ నొక్కి చెబుతున్నారు. ఆయన క్షమించుటకు మనం ఏమిచేయవలెను మరియు క్షమాపణపొందుటకు ఒక వ్యక్తి ఏమిచేయవలెను అన్న దాని గురించి నిర్ధిష్టమైన వివరాలు ఏమీ చెప్పటం లేదు.

క్షమాపణ దేవుని అడగమని పొందమని యేసు చెప్పుటలేదు. అలాగని (మత్తయి 6:12, లూకా; 1 యోహాను 1:9) లో చెప్పబడినట్లుగా మన పాపములను మనం ఒప్పుకొనిన యెడల ఆయన మనలను క్షమించుమని చెప్పుతున్న లేఖనములను మనం పట్టించుకోవలసిన అవసరం లేదా? యేసు ఇక్కడ ఈవిధంగా ప్రస్తావించలేదు కనుక, మనము పాపము చేసినప్పుడు దేవుని క్షమాపణ అడగనక్కరలేదని అనుకోవచ్చునా? ధర్మశాస్త్రము చెబుతున్న ప్రకారం చూస్తే అలా అర్థం చేసుకోవడమూ అజ్ఞానమే అవుతుంది. ఇతరులు అడిగినప్పుడు వాళ్ళని మనం క్షమించాలని లేఖనాలు చెప్పేదాన్ని పట్టించుకోకపోవడం కూడా బుద్ధిహీనత అవుతుంది.

## ఇంకొక అభ్యంతరం

క్రీస్తు తన వస్త్రములను వొలిచే సిపాయిల గురించి తండ్రియైన దేవుని, వారిని

క్షమించమని వారు చేయుచున్నది వారెరుగరని (లూకా 23:34) లో మనము గమనించాము. ప్రజలు వేడుకొన కుండానే దేవుడు క్షమిస్తాడని ఇది సూచించుటలేదు కదా?

ఇది కొంతవరకే సూచిస్తున్నది. అమాయకులైన వారి యెడల దేవుడు దయ కలిగి ఉంటాడని కొంతమేరకు క్షమిస్తాడని ఇది సూచిస్తుంది. ఎందుకంటే దేవుడు న్యాయవంతుడు. తెలిసి పాపం చేసే వారినే ఆయన లెక్కలోనికి తీసుకుంటాడు.

సిపాయిలకొరకు యేసు చేసిన ప్రార్థన వలన వారు ఖచ్చితముగా పరలోకమునకు చేరుతారని కాదు. దేవుని కుమారుడని తెలియక, ఆయన వస్త్రములను వొలిచి ఆఘోర కార్యమునకు వారు శిక్షార్హులు కాకుండా, ఉండటమే ఆ ప్రార్థన యొక్క ఉద్దేశ్యము. అప్పుడు వారు చేయుచున్న పని ఒక సామాన్య నిందితుని శిక్షించే వారి సహజచర్య అయ్యివుండుట కాబట్టి ప్రభువైన దేవుడు వారి యెడల దయ చూపెను. వారు గనుక ఆ కార్యము తెలిసి చేసినట్లయితే వారికి తప్పక శిక్ష నిర్ణయించబడేది.

మనము కూడా మన యెడల ఇతరులు తెలియక చేసే, హానిని క్షమిస్తామని మన శత్రువులను ప్రేమిస్తామని మనల ద్వేషించు వారికి మేలు చేస్తామని మనలను క్షమించు వారిని దీవిస్తామని మనలను బాధపెట్టు వారి కొరకు, ప్రార్థిస్తామని యేసు కోరుతున్నాడు(లూకా 6:27-28) మన యెడల ఇతరుల ద్వేషమును మన ప్రమేమయంతో కరిగించడానికి, ప్రయత్నించాలి. చెడును మంచితో జయించాలి. ఈ విషయము మోషే ధర్మశాస్త్రంలోకూడా చెప్పబడినది

> నీ శత్రువుని యెద్దయినను గాడిదయైనను తప్పిపోవు చుండగా అది నీకు కనబడినయెడల అగత్యముగా దాని తోలుకొనివచ్చి వాని కప్పగింపవలెను. నీవు నీ పగవాని గాడిద బరువుక్రింద పడియుండుట చూచి, దానినుండి తప్పింపకయుందునని నీవు అనుకొనినను అగత్యముగా వానితో కలిసి దాని విడిపింపవలెను (నిర్గమ 23:4-5).
>
> నీ పగవాడు ఆకలిగొనినయెడల వానికి భోజనము పెట్టుము. దప్పిగొనినయెడల వానికి దాహమిమ్ము. అట్లు చేయుటచేత వాని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు. యెహోవా అందుకు నీకు ప్రతిఫలమిచ్చును సామె 25:21-22).

ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషమేమంటే, మన శత్రువులను ప్రేమించమని మనలను ద్వేషించువారికి మంచి చేయమని, మనలను శపించువారిని, దీవించమని, మనలను గాయపరచినవారిని గాయపరచిన వారి కొరకు ప్రార్థించమని (లూకా 6:27-28 చూడుము) చెప్పాడేగాని వారిలో ఎవరిని కూడా క్షమించమని అనలేదు. మనము జనులను క్షమించకుండా ప్రేమిస్తూ ఉండగలము దేవుడు కూడా జనులను క్షమించకుండా ప్రేమిస్తూనే ఉంటాడు. మనము వారిని **తప్పక** ప్రేమించాలి అని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు. వారియెడల మన ప్రేమ మన చర్యల ద్వారా ప్రకటించబడాలి.

ఆయన వస్త్రములను ఈ సిపాయిలు పంచుకునేటప్పుడు యేసు అతని తండ్రికి ప్రార్థన చేసి వారిని క్షమించమని అడిగినంత మాత్రాన ఈ అంశం మీద లేఖనములలో మనము చదివినదంతా వదులుకుని ఎవరెవరు మనకు వ్యతిరేకముగా పాపముచేసారో వారిని క్షమించాలని ఇది నిరూపించటం లేదు గురించి  మనయెడల తెలియక తప్పు చేసిన వారిని మనం సహజంగానే క్షమిస్తామని వారియెడల మిక్కటమైన దయను చూపిస్తామని ఇది మనకు తెలియజేస్తున్నది.

## మత్తయి 18:15-17 లో చెప్పబడిన ప్రకారము నడుచుకొనుట.

సమాధాన పడుటకు యేసు సూచించిన నాలుగు పద్దతులు అర్థము చేసుకొనుట సులువేకాని వాటిని నిజజీవితంలో అనుసరించడం చాలా కష్టము. యేసు ఈ నాలుగు పద్ధతులను గూర్చి సూచిస్తున్నాడు. ఇది సహోదరుడు ఎకు వ్యతిరేకముగా సహోదరుడు బి పాపముచేసాడన్న దృష్టితో యేసు ఈ పద్దతులను చేసాడు. వాస్తవానికి సహోదరుడు 'ఎ' తప్పు చేసి ఉండవచ్చు ఈ పరిస్థితిని అన్ని కోణాలలో అన్ని విధాలుగా ఊహించుకుందాము.

ఒక వేళ సహోదరుడు 'ఎ' సహోదరుడు  'బి' తనకు అపరాధము చేసినాడు అన్నది తెలుసుకున్నట్లయితే సహోదరుడు 'బి' కంటిలోని దూలము వెతుకుతూ తాను ఎక్కువగా విమర్శింపబడక ఉండేలాగా మొదట గమనించుకోవలెను. . చిన్న చిన్న తప్పిదములను చూసి చూడనట్లుగా పోనిచ్చి కరుణ చూపించాలి (మత్తయి 7:3-5). ఏది ఏమైనప్పటికి సహోదరుడు 'ఎ' సహోదరుడు 'బి' పట్ల ఒక తప్పిదము విషయమై అవమానముతో కోపపడిన యెడల, 'ఎ' అతనితో ముఖాముఖముగా మాట్లాడవలయును.

సహోదరుడు 'బి' యెడల క్రీస్తు ప్రేమను ప్రదర్శిస్తూ యేసు ఆజ్ఞ ప్రకారం విధేయులై వ్యక్తిగతంగా పరిష్కారం చేసుకోవలెను. సమాధానపరచటం మరియు ప్రేమ చూపటము మీదే అతని ధ్యాస ఉండవలెను. అతను చేసిన తప్పును ఎవ్వరికి చెప్పకూడదు. "ప్రేమ అనేక పాపములను కప్పును" (1 పేతురు 4:8) మనము ఎవరినైన ప్రేమించినయెడల వారి పాపపములను ఎత్తి చూపక వాటని కప్పివేస్తాము.

ప్రేమను ప్రదర్శిస్తూ సున్నితముగా నిలదీయాలి. ఈలాగు చెప్పవచ్చును. "సహోదరుడా 'బి' మన స్నేహమునకు చాలా విలువనిస్తున్నాను. కాని ఏదో జరిగింది అది నా హృదయములో నీకు వ్యతిరేకంగా ఒక గోడ. ఈ గోడ నిలిచియుండుట నాకిష్టం లేదు. అందుకని నాకు వ్యతిరేకముగా పాపము చేసియున్నావు అని నేనెందుకు అనుకుంటూన్నానో నీకు చెప్పాలి ఎందుకంటే మనం సమాధాన పడుటకు లేక రాజీ పడుటకు అవకాశముంటుంది.  ఒకవేళ నేను కూడా ఈ సమస్యకు కారణమై యున్నయెడల నాకు తెలియపరచు". అప్పుడు నెమ్మదిగా సున్నితంగా ఆ తప్పు ఏమిటో చెప్పవలయును.

చాలా సందర్భాల్లో సహోదరుడు 'బి' తాను 'ఎ' విషయములో తప్పు చేసానని గుర్తించడు. కాని తాను తప్పుచేసానని గ్రహించిన వెంటనే క్షమాపణలు వేడుకుంటాడు. అదే గనుక జరిగితే సహోదరుడు 'ఎ' సహోదరుడు 'బి' ని వెంటనే క్షమించాలి. అప్పుడు వారి మధ్య సమాధానం ఏర్పడుతుంది.

ఇంకొక విధంగా చెప్పాలంటే సహోదరుడు 'బి' చేసిన తప్పును సమర్ధించుకొనుటకు ప్రయత్నిస్తాడు. నేను కేవలం సహోదరుడు 'ఎ' నా పట్ల చేసిన తప్పుకు నేను స్పందిస్తున్నాను అని చెబుతాడు. ఇదే నిజమయితే సహోదరుడు "బి" సహోదరుడు "ఎ"తో ఎదురుపడి మాట్లాడి ఉండవచ్చు. కాని ఇప్పటికీ ఒక అవగాహనకు వచ్చి సమాధానపడుటకు అవకాశ మున్నది.

ఈ విషయంలో అవమానపరచుకున్న ఇద్దరు ఎక్కడ తప్పు జరిగింది ఏమి జరిగింది చర్చించుకోవాలి. వారు ఇద్దరు వారు చేసిన తప్పును బట్టి ఒకరికొకరు క్షమాపణ అడుగుకోవాలి. అప్పుడు సమాధానము సాధించిన వారవుతారు.

మూడవ పరిస్థితి ఏమనగా సహోదరుడు ఏ మరియు బి ఇద్దరు సమాధాన పడలేరు. అందుకని వారికి సహాయము కావాలి కాబట్టి రెండవ మెట్టుకు వెళ్ళుట అవసరము.

## రెండవ మెట్టు

సహోదరులు "ఎ" మరియు సహోదరుడు "బి" ఇద్దరు కలిసి తమకు సహాయంగా మూడవ వ్యక్తి ఎవరై ఉండాలి ఎవరు సమాధానపరచుటకు సహకరించాలి అనే విషయాన్ని ఇద్దరు నిర్ణయించుకుంటే చాలా మంచిది. సహోదరులు "సి" మరియు "డి" ఇద్దరు ఎ మరియు బి సహోదరులను ప్రేమించాలి మరియు వీరిద్దరూ సి మరియు డిలకు తెలిసి ఉండాలి, అప్పుడు పక్షపాతము తావు ఉండదు. సి మరియు డి లకు మాత్రమే ఎ , బిలు వారికున్న ప్రేమ మరియు గౌరవమును బట్టి అన్ని విషయాలు దాచకుండా పంచుకోవాలి.

ఒకవేళ సహోదరుడు బి ఈ విషయంలో సహకరించకపోయిన యెడల సహోదరుడు "ఎ" తమకు సహాయం చేయగల ఒకరిద్దరిని ఎంపిక చేసుకొనుటలో బాధ్యత వహించాలి.

సహోదరులు "సి" మరియు "డి" జ్ఞానముగల వారైన యెడల వారు "ఎ" మరియు "బి" యొద్దనుండి అనగా ఇరువైపులవారు చెప్పేది పూర్తిగా విననంతవరకు వారు తీర్పు తీర్చరు. ఒకసారి సి మరియు డి తీర్పు ప్రకటించిన తరువాత ఏ మరియు బి ఇద్దరు మర్యాదగా గౌరవ ప్రదముగా వారు ఇచ్చిన సలహాలు అంగీకరించాలి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించాలి. ఒకరికి లేక ఇద్దరికి క్షమించే సలహాలు ఇచ్చినప్పుడు వాటిని పాటించాలి.

"సి" మరియు "డి" సహోదరులు పక్షపాతముగా ఏమాత్రము కనిపించకూడదు మరియు వారికి వ్యక్తిగతముగా ఎలాంటి ప్రమాదకరమైన పరిస్థితిరానివ్వకూడదు మరీ ముఖ్యముగా ఎమరియు బి ఇద్దరూ మారు మనస్సు పొందాలి మరియు వాస్తవంగా ఒక్కరిలోనే మార్పు రావలసిన అవసరం ఉన్నప్పటికీ, ఎ మరియు బి ఇద్దరూ మారు మనస్సు పొందాలి అని తీర్పుచెబుతూ వ్యక్తిగతంగా ఎలాంటి ప్రమాదకరమైన పరిస్థితిని రానివ్వకూడదు. ఎ మరియు బిలు తమ తీర్పును తిరస్కరించిన పక్షంలో ఆ విషయం సంఘం ఎదుటికి తీసుకొనిపోబడుతుంది అప్పుడు తీర్పు విషయంలో తమయొక్క పిరికితనం సంఘమంతటికి తెలిసిపోతుంది అన్నది వారికి తెలియాలి. సి మరియు డిలకు వచ్చే శోధన ఏమనగా ఎ మరియు బితో తమ స్నేహాన్ని నిలబెట్టుకోవాలనే ప్రయత్నాలు చేయడం వలన సత్యానికి రాజీపడటం జరుగుతోంది. అందుకే ఒకరికంటే ఇద్దరు న్యాయాధిపతులు ఉండటం చాలా మంచిది, ఎందుకంటే వారు ఒకరినొకరు

సత్యములో బలపరచుకొందురు.

## మూడవ విధానం

ఒకవేళ ఎ లేదా బి, సి మరియు డి లు ఇచ్చే తీర్పును స్వీకరించకపోతే, ఆ విషయాన్ని సంఘం ముందుకు తీసుకుపోవాలి. ఈ మూడవ విధానం సంస్థాపరమైన సంఘాల్లో ఎప్పటికీ జరగదు-- అది కూడా మంచి కారణమువలననే -- ప్రజలు తప్పుకోవటం వలన సంఘం అనివార్యంగా విడిపోవలసిన పరిస్థితి వస్తుంది. యేసు ఎప్పుడు కూడా స్థానిక సంఘాలు గృహంలో పట్టలేనంత పెద్దవిగా ఉండాలని ఉద్దేశించలేదు. చిన్న సంఘంలోని సభ్యులందరికీ ఎ మరియు బి ల గురించి తెలుసు మరియు ఒకరినొకరు పట్టించుకుంటారు. ఇది మూడవ విధానం ప్రకారం వాక్యాను సారంగా ఏర్పాటు చేయబడింది. సంస్థాపరమైన సంఘంలో, ఎ, బి గురించి ఎరిగియుండి వారిని ప్రేమిస్తున్న సభ్యులు గల చిన్న సహవాసంలో ఈ మూడవ విధానం జరుగుట సాధ్యపడుతుంది. ఒకవేళ ఎ మరియు బి వేరు కమిటీలలో సభ్యులై ఉంటే, రెండు కమిటీల నుంచి తగిన సభ్యులు నిర్ణయాలు తీసుకునే కమిటీలో సేవచేయవచ్చు.

ఒక్కసారిసంఘం తీర్పు ఇచ్చినప్పుడు దానిని తిరస్కరించుట వలన కలిగెడి పర్యవసనమును గ్రహించి, ఆ తీర్పుకు సహోదరులు ఎ మరియు బి కట్టుబడి ఉండాలి. క్షమాపణలు వేడుకోవాలి, క్షమించాలి మరియు సమాధానమును కలిగి ఉండాలి.

ఒకవేళ ఎ లేదా బి క్షమాపణ అడగకపోతే, అతడు సంఘం నుండి వెలివేయబడాలి. ఇక సంఘంలో ఎవ్వరూ అతనితో సహవాసం చేయకూడదు. ఈలోపులో పశ్చాత్తాపం చెందని వ్యక్తి తనకు తానే సంఘం నుండి ముందుగానే తప్పుకుని ఉండచ్చు. అతను ఇప్పుడు చెప్పబడిన పద్ధతుల్లో ఏది అనుసరించకపోయినా అతడు ఆ పని ఎప్పుడో చేసి ఉండచ్చు. అతనికి తన ఆత్మీయ కుటుంబమును ప్రేమించుటకు తగిన అంకితభావం కలిగి ఉండలేదని దీనిని బట్టి తెలుస్తోంది.

## ఒక సాధారణమైన సమస్య

సంస్థాపరమైన సంఘాల్లోని సభ్యుల్లో ఏదైనా తగాదాలు వస్తే వారు ఆ సంఘాన్ని వదిలి మరో సంఘానికి వెళ్ళుట ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని అనుకుంటారు. ఆ ఇతర సంఘ పాస్టరు తన సంఘాన్ని విస్తరించాలన్న ఉద్దేశ్యం కలిగి ఉండి మరియు ఇతర పాస్టరులతో సత్‌సంబంధం కలిగి ఉండని కారణంగా అతను ఇలా వలస వచ్చిన సభ్యులను తన సంఘంలో చేర్చుకుంటాడు. ఇది సమాధాన పడుటకు క్రీస్తు ఆదేశించిన విధానాలను నిరర్థకం చేస్తోంది. సాధారణంగా కొద్ది నెలలు లేక సంవత్సరం గడవక ముందే ఈ తప్పుచేసిన వ్యక్తి తనను చేర్చుకున్న పాస్టరు యొక్క సంఘాన్ని వదిలి మరియొక సంఘంలో చేరితే, అతడు తిరిగి తప్పుచేసిన వాడవుతాడు.

సంఘం ఒక గృహములో సరిపడేంత చిన్నగా ఉండి, ఆ సంఘ కాపరి/పెద్ద/అధ్యక్షుడు సంఘముతో కలిసిపోయి అంతా ఒక ఉమ్మడిగా ఉంటూ పనిచేయాలి. అయితే

ఒక సంఘములో నుండి వెలివేయబడిన వ్యక్తి మిగత అన్ని సంఘాల్లోనుండి కూడా వెలివేయబడతాడు. కనుక తన సంఘంలోనికి నూతనంగా వస్తున్న ఒక క్రైస్తవుడిని ఆ సంఘ పాస్టరు అతని పూర్వపు సంఘం గురించి అతనితో విచారించిన పిమ్మట అతని మునుపటి సంఘ పాస్టరుతో అతనిని తన సంఘంలో చేర్చుకోవాలా వద్దా అని అడిగి తెలుసుకోవాలి.

## పరిశుద్ధమైన సంఘం పట్ల దేవుని ఉద్దేశ్యం

సంస్థాపరమైన సంఘాల్లో ఉన్న సామాన్యమైన సమస్య ఏమిటంటే, ఆ సంఘాల్లోని సభ్యులు కేవలం తమ గొప్పలు చూపుకొనుటకు చర్చికి వస్తారు. ఎందుకంటే వారిమధ్య ఉన్న సంబంధం పూర్తిగా సాంఘీకమైనదిగా ఉంటుంది కనుక. వారు ఎటువంటి జీవితం జీవిస్తున్నారో అన్న విషయం సంఘ సభ్యులలో ఎవ్వరికీ చివరికి సంఘ పాస్టరుకు కూడా తెలియదు. సంఘానికి వచ్చే అపవిత్రులు సంఘానికి మచ్చ తెస్తుంటారు. ఇదంతా గమనిస్తున్న బయట వారికి తాము ఊహించుకున్న క్రైస్తవులకు, అవిశ్వాసులకు పెద్ద తేడా లేనట్లుగా అనిపిస్తుంది.

దీనిని బట్టి సంస్థాపరమైన సంఘ నిర్మాణ తీరు దేవుడు ఉద్దేశిస్తున్న పరిశుద్ధ సంఘం కాదన్న నిజం ప్రతి ఒక్కరికీ అర్థమైపోవాలి. అపవిత్రులు మరియు వేషదారులు ఈ సంస్థాపరమైన సంఘాల్లో ఉంటూ క్రీస్తుకు అపకీర్తి తెస్తున్నారు. మత్తయి 18:15-17లో మనము చదివినట్లుగా సంఘంలోని సభ్యులు అంకిత భావం కలిగి ఉండాలని పరిశుద్ధులై ఉండాలని అటువంటి సంఘాన్ని యేసు కోరుకుంటున్ననట్లు చూస్తాము. ఈ లోకం క్రీస్తు యొక్క పరిశుద్ధమైన సంఘ వదువును చూడాలి. అయితే తన భర్త పట్ల విశ్వాసఘాతకురాలైన భార్య వలె సంఘం నేడు వేశ్యవలె మారిపోవటాన్ని ఈ లోకం గమనిస్తోంది.

తనకు తాను పవిత్ర పరచుకుంటూ ఈ దైవికమైన ఉద్దేశ్యం కలిగిన సంఘం, కొరింథీ సంఘంతో ఒక క్లిష్టమైన పరిస్థితి గురించి పౌలు చెప్పిన దానికి సాక్ష్యంగా ఉంది. సంఘంలో చేర్చబడిన వ్యక్తి తన సవతి తల్లితో అక్రమసంబంధం కలిగిన వ్యక్తిని పోలి ఉన్నాడు.

> మీలో జారత్వమున్నదని వదంతి కలదు. మీలో ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైనను జరుగదు. ఇట్లుండియు మీరు ప్పొంగుచున్నారు గాని మీరెంతమాత్రము దు:ఖపడి యీలాటి కార్యము చేసిన వానిని మీలోనుండి వెలివేసిన వారు కారు. నేను దేహవిషయమై దూరముగా ఉన్నను ఆత్మవిషయమై సమీపముగా ఉండి, మీతో కూడ ఉండినట్టుగానే యిట్టి కార్యము ఈలాగునచేసినవానిని గూర్చి యిదివరకే తీర్పు తీర్చియున్నాను. ఏమనగా, ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు శరీరేచ్ఛలు నశించుటకై మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీరును, నా ఆత్మయు

> మన ప్రభువైన యేసుక్రీస్తు బలముతో కూడి వచ్చినప్పుడు, అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను.... జారులతో సాంగత్యము చేయవద్దని నా పత్రికలో మీకు వ్రాసియుంటిని. అయితే ఈ లోకపు జారులతోనైనను, లోభులతోనైనను, దోచుకొనువారితోనైనను, విగ్రహారాధకులతోనైనను, ఏమాత్రమును సాంగత్యము చేయవద్దని కాదు; అలాగైతే మీరు లోకములోనుండి వెళ్ళిపోవలసివచ్చును గదా? ఇప్పుడైతే, సహోదరుడనబడిన వాడెవడైనను జారుడుగాని లోభిగాని విగ్రహారాధకుడుగాని తిట్టుబోతుగాని త్రాగుబోతుగాని దోచుకొనువాడుగాని అయియున్నయెడల, అట్టివానితో సాంగత్యము చేయకూడదు భుజింపనుకూడదని మీకు వ్రాయుచున్నాను. వెలుపలివారికి తీర్పు తీర్చుట నా కేల? వెలుపలి వారికి దేవుడే తీర్పు తీర్చును గాని, మీరు లోపటివారికి తీర్పు తీర్చువారు గనుక ఆ దుర్మార్గుని మీలో నుండి వెలివేయుడి (1కొరింథీ 5:1-5, 9-13).

ఈ వ్యక్తిని సమాధాన పడుటను గూర్చి చెప్పబడిన మూడు పద్ధతుల ద్వారా తీసుకెళ్ళటం అనవసరం. ఎందుకంటే ఇతను నిజమైన విశ్వాసి కాడు. పౌలు ఇటువంటి వ్యక్తిని ''పేరుకు మాత్రం సహోదరుడు'' అనియు మరియు, ''చెడ్డవాడు'' అనియు సంబోధిస్తున్నాడు. పౌలు ఇంకను ఇలా వ్రాసాడు,

> అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగలవారైనను పురుష సంయోగు లైనను, దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు (1 కొరింథీ 6:9-10).

కొరంథీ సంఘములోని ఈ వ్యక్తి వలె అనీతిమంతులు తమ తప్పుడు విశ్వాసాన్ని చూపెడుతూ మోసం చేస్తున్నారు. అటువంటి వారిని సహోదరులవలె భావించకూడదు, సమాధానపడుటకు కావలసిన నాలుగు విధానాలను వారు అనుసరించనీయ కూడదు. వారిని వెలివేయాలి, ''సాతాను వైపుకు త్రిప్పివేయాలి'' కాబట్టి సంఘం వారి మోసాన్ని బలపరచదు, కనుక వారు (1కొరింథీ 5:5లో వలె) ''యేసు యొక్క రాకడ దినమున రక్షింపబడు'' నిమిత్తం పశ్చాత్తాపం చెందవలసిన అవసరాన్ని గుర్తించగలరు.

నేడు ప్రపంచమంతటా ఉన్న పెద్ద సంఘాల్లోని వందలాది మంది ప్రజలు క్రైస్తవుల వలె నటిస్తున్నారు కాని, బైబిలులోని ప్రమాణికలను బట్టి చూస్తే వారు అవిశ్వాసులని చెప్పవచ్చు. వారిని సంఘంలో నుండి వెలివేయాలి. సంఘంలో ఉన్న పశ్చాత్తాపం చెందని వ్యభిచారులను, జారత్వం కలిగిన వారిని, పురుషసంయోగులను, త్రాగుబోతులను

వీరనందరినీ తనలో ఉండకుండా చూసుకునే బాధ్యత సంఘానిదే అని లేఖనాలు స్పష్టంగా చెబుతున్నాయి. అయిననూ అటువంటి వారు, "కృప" అనుమాటను సాకుగా పెట్టుకొని ఇటువంటి మనస్థత్వమే కలిగిన ఇతర సంఘస్తులతో కలసి ఒక కమిటీగా ఏర్పడి తప్పుడు విధానాలను ప్రోత్సహించుకుంటున్నారు. జీవితాలనే మార్చివేసే శక్తివంతమైన యేసు సువార్తకు ఇది తలవంపులు తీసుకువస్తున్నది.

## పతనమైపోయిన నాయకులు

చివరిగా ఓ ప్రశ్న, ఒక నాయకుడు భయంకరమైన పాపంలో పడిపోయి (వ్యభిచారం వంటిది) తిరిగి పశ్చాత్తాపం చెందినట్లయితే, వెంటనే తన పూర్వపు స్థితిని పొందగలడా? దేవుడు ఆ పశ్చాత్తాపం చెందిన నాయకుణ్ణి (అలాగే సంఘాన్ని) వెంటనే క్షమించినప్పటికీ, తన సంఘస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని అతడు పోగొట్టుకుంటాడు. ***నమ్మకం అనునది సంపాదిస్తేనే వస్తుంది.*** కనుక పతనమైపోయిన నాయకులు తమకు తాముగా నాయకత్వ స్థానం నుండి తొలగిపోయి, తమ విశ్వసనీయతను రుజువు చేసుకునేంత వరకు ఆత్మీయ విచారణకు లోబడవలెను. తిరిగి వారు ప్రారంభించవచ్చును. ఎవరైతే తిరిగి నమ్మకాన్ని పొందుటకు తక్కువ స్థాయిలో తనను తాను తగ్గించుకొని పనిచేయుటకు ఇష్టపడరో వారికి నాయకత్వ బాధ్యతలు సంఘం తిరిగి ఇవ్వకూడదు.

## సంగ్రహము

శిష్యులను చేయు సేవకుడు, "సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు, ఖండించుచు, గద్దించుచు బుద్ధి చెప్పుటకు" (2 తిమోతి 4:2) పిలువబడెను, మన పిలుపు విషయములో సిగ్గుపడకూడదు. మన శిష్యులకు, ఒకరిపట్ల ఒకరు ఎల్లప్పుడు సహనం కలిగి అవసరమైనప్పుడు ఒకరినొకరు వారించుకుంటూ, మరీ అవసరమొస్తే ఈ విషయంలో ఇతరుల సహాయం కూడా తీసుకుంటూ మరియు క్షమించుకుంటూ ఈ విధంగా ఒకరిపట్ల ఒకరు నిజమైన ప్రేమను కలిగి వుండాలని వారికి బోధించాలి. విరిగిపోయిన సంబంధాలను తిరిగి కట్టలేని బూటకపు క్షమాపణకంటే ఇది ఎంతో నయం. దేవుని నామానికి ఘనత తెచ్చునట్లు, సంఘాన్ని పరిశుద్ధంగా, పవిత్రంగా ఉంచుటకు ప్రతి విషయంలో దేవునికి లోబడుటకు ప్రయత్నిద్దాము.

సంఘానికి సంబంధించిన క్రమశిక్షణ మరియు సభ్యులను ఎదురించుటను గురించి మరి ఎక్కువ ధ్యానించవలె నంటే ఈ వచనములను చదవగలరు (రోమా 16:17-18; 2కొరింథీ 13:1-3; గలతీ 2:11-14; 2థెస్స 3:6, 14-15; 1 తిమోతి 1:19-20, 5:19-20, తీతుకు 3:10-11; యాకోబు5:19-20; 2 యోహాను 10-11 చూడుము).

